


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శనివారం | 15 | నవంబర్ | 2025 | పేజీలు: 08


## సజావుగా కొనుగోళ్లు

# చేపట్టాలి

**కొన్న ధాన్యం మిల్లులకు తరలించాలి**

**మిల్లుల వద్ద జాప్యం ఉండొద్దు**

**కలెక్టర్ బి సత్య ప్రసాద్**



**జగిత్యాల, అక్షిత ప్రతినిధి :** నాణ్యత ప్రమాణాలతో కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని మెట్ పల్లి మండలంలోని ఆత్మ నగర్, ఆత్మకూరు, జగ్గసాగర్, ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక పేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని ..మిగతా 2లో



# దూది విక్రయాలపై ఆంక్షల కత్తి

**కొరకరాని కొయ్యలా కపాస్ యాప్ నిబంధనలు**

**ఎకరానికి కేవలం 7 క్వింటాళ్ల విక్రయ పరిమితి**

**గత్యంతరం లేక ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు**

**సీసీఐ, కాపాస్ నిబంధనలకు తాళలేక తక్కువ ధరకు విక్రయం**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** పత్తి రైతులు తాము పండించిన పంటను అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసే బాధ్యత కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తీసుకువస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. పత్తిలో తేమ శాతం 8-12% మధ్య ఉంటేనే కొనుగోలు చేస్తామని చెప్పడం రైతులకు అడ్డంకిగా మారుతున్నది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చేలల్లో పత్తి తడిసింది. దీంతో రైతులు పండించిన పత్తిలో సుమారు 17 శాతం వరకు తేమ ఉంటున్నది. దీంతో నిబంధనల ప్రకారం తేమ లేదని సీసీఐ అధికారులు పంట కొనుగోలు చేయడానికి ..మిగతా 2లో

# చదువే లక్ష్యమవ్వాలి

**క్రమశిక్షణతో ఉజ్వల భవిత**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** చదువే ధ్యేయంగా బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, చిన్న వయసులోనే క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలన్నారు. రోజుకు నిర్దిష్ట సమయం చదువుకు కేటాయించాలని, సోషల్ మీడియా మొబైల్ ఫోన్ ఇన్స్టాగ్రామ్‌ల వినియోగాన్ని పరిమితం చేయాలని, పుస్తక పఠనం ద్వారా నైపుణ్యాభివృద్ధి ..మిగతా 2లో

# ఇసుక రీచ్‌లు షురూ!

**ప్రమాదాలకు కళ్లెం ఎలా?**

**లారీల అతివేగంతో రోడ్డు ప్రమాదాలు...**

**సిబ్బందిని నియమించి ప్రమాదాలను అరికట్టాలి**





(ఫైల్ ఫోటో)

**మహాదేవపూర్, అక్షిత ప్రతినిధి :** గోదావరి పరివాహక ప్రాంతమైన మహాదేవపూర్ మండలంలో మళ్లీ ఇసుక రీచ్ లు పునః ప్రారంభం కావడంతో రోజు రోజుకి లారీల తాకిడి పెరుగుతోంది. హైదరాబాద్, వరంగల్ మహానగరాల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి ఇసుక కోసం లారీలు స్టాకు యార్డుల వద్దకు క్యూ ..మిగతా 2లో



# చదువు భవితకు పునాది

**విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళితే అనుకున్న ..మిగతా 2లో

## సజావుగా కొనుగోళ్లు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**

తేమశాతం 17% వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 24/48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. టార్పాలిన్, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉండాలని నిర్వాహకులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా వాహనాల నుండి అన్ లోడింగ్ అయ్యేలా చూడాలని, హమాలీల సమస్య లేకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. గ్రేడ్ ' ఏ ' రకానికి 2389/- రూ.సాధారణ రకానికి 2369/- రూ.

సన్నరకం ధాన్యానికి క్వింట కు 500/- రూ. బోనస్ ప్రభుత్వం అందిస్తుందని రైతులకు తెలిపారు.అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శించి సెంటర్ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు జరుగకుండా కొనుగోలు సజావుగా జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వెంటనే నిర్వాహకులకు రైతు వివరాలు అందించాలని తెలిపారు.ఈ పర్యటనలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్ డిఓ రఘువరన్, ఎమ్మార్వోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చదువే లక్ష్యమవ్వాలి



**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నత లక్ష్యాలు నిర్ణయించి వాటిని సాధించే దిశగా ప్రతిరోజు కృషి చేయాలన్నారు. ఆడపిల్లలు మగ పిల్లల కంటే తక్కువ కాదని, భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని అన్నారు.చదువుకుంటే డాక్టర్లు, కలెక్టర్లుగా, తయారు కావచ్చుని, మనసులో ఏది బలంగా అనుకుంటే ఆ విధంగా తయారవ్వవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై అశోక్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి. సిడబ్ల్యుసి చైర్మన్ చింత కృష్ణ ,చైల్డ్ వెల్ఫేర్ సంస్థ నాగ సేనరెడ్డి ,డిసిపిఓ గణేష్,సరిత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువు భవితకు పునాది




**మొదటి పేజీ తరువాయి...**

లక్ష్యాన్ని సాధించగలరని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా కొత్తకోట మండల కేంద్రంలోని కొత్తకోట ప్యూపిల్స్ పాఠశాలలో కిడ్స్ ఉత్సవ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గతంలో ఆ పాఠశాలలో చదివి మెడికల్ సీట్లు సాధించిన పలువురు విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళితే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తమ ఆహ్వానం మేరకు బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాలకు విచ్చేసిన కలెక్టర్ కు పాఠశాల యాజమాన్యం జ్ఞాపికను అందజేశారు. పాఠశాల చైర్మన్ రాజవర్ధన్ రెడ్డి, డీఈవో అబ్దుల్ ఘని, ఎంపీడీవో వినీత్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దూది విక్రయాలపై ఆంక్షల కత్తి

**మొదటి పేజీ తరువాయి...**

నిరాకరిస్తున్నారు. ఎలాగూ స్లాట్ బుక్ చేసుకున్నాము కదా అని మార్కెట్ కు తీసుకువెళ్తే తేమశాతం ఎక్కువగా ఉందంటూ కొర్రీలు పెట్టడంతో గత్యంతరం లేక ఇలాంటి పరిస్థితు లన్నీ ప్రైవేటు వ్యాపారులు, దళారులకు అదనుగా మారింది. రైతులు గత్యంతరం లేక వారికి తక్కువ ధరకే తమ పత్తి అమ్ముకుంటున్నారు.

**చుక్కలు చూపిస్తున్న 'కాపాస్' యాప్**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొరకరాని కొయ్యగా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ నిబంధనల ప్రకారం సీసీఐ అధికారులకు ఒక్కో రైతు ఒక ఎకరంలో పండించిన పత్తిని కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయాలనే మార్గదర్శకాలు వచ్చాయి. దీంతో ఎక్కువ పండించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే రైతు లు ముందుగానే తమ స్మార్ట్ఫోన్లలో కాపాస్ అనే యాప్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలనే నిబంధనలు కూడా ఇబ్బందిగా మారింది.





యాప్ ద్వారా పత్తి విక్రయించుకునేందుకు రైతులు ఇబ్బందిపడుతున్నారు. అలాగే తేమశాతం నిబంధన కూడా మరో అడ్డంకి. ఇలాంటి పరిస్థితుల్లో, సీసీఐ అధికారులు తేమ శాతం నిబంధనలో 2 శాతం వరకు సడలింపునిచ్చి, కొనుగోళ్ల వేగవంతం చేస్తేనే తాము నష్టాల నుంచి బయటపడ తామని రైతులు వేడుకుంటున్నారు.

**రైతులు ఏఈఓలను సంప్రదించాలి: ఏఓ అంజనీ దేవి**

రైతులు ఎకరానికి ఏడు క్వింటాళ్లు మాత్రమే తీసుకోవాలనే నిబంధన ఉన్న తమకు ఎక్కువ పత్తిని అమ్ముకోవాలంటే ముందుగా ఏఈఓ లను సంప్రదించి అదనపు 5 క్వింటాలను రికార్డు నమోదు చేయించుకోవాలని వలిగొండ మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి అన్నారు. స్లాట్ బుకింగ్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న గ్రామ ఏఈఓలను సంప్రదించాలని వారు తెలిపారు.

# ఇసుక రీచ్‌లు షురూ!

**మొదటి పేజీ తరువాయి...**

కదుతున్నాయి. ఓవైపు ప్రభుత్వానికి ఆదాయం, మరోవైపు పలు గ్రామాల ప్రజలకు జీవనోపాధి దొరుకుతున్నది. ఇది ఇలా ఉంటే నిత్యం వందల సంఖ్యలో ఇసుక లారీలు స్టాక్ యార్డులకు వెళు తున్న క్రమంలో అతివేగం కారణంగా ప్రమాదం మృత్యువు రూపంలో పొంచి ఉందని పలువురు గుర్తు చేస్తున్నారు. గతంలో మాదిరిగా తాత్కాలిక సిబ్బందిని నియమించి,నో ఎంట్రీ బోర్డులు,చెక్పోస్టులను ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని కోరుతున్నారు.

**గత ప్రభుత్వ హయాంలో**

గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా 2016 వ సంవత్సరంలో గోదావరి పరివాహక ప్రాంతమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ఇసుక రీచ్ లను టెండర్ల ప్రక్రియ ద్వారా ఏర్పాటు చేసింది. దీంతో ప్రభుత్వానికి ఆదాయంతో పాటు గ్రామస్తులకు జీవనోపాధి లభించింది. కష్టకాలం కరోనా సమయంలో పలు గ్రామాల ప్రజలకు ఇసుక రీచ్ లు ఎంతో ధైర్యాన్ని అందించి, ఆదుకున్నాయి.

**లారీల అతివేగంతో రోడ్డు ప్రమాదాలు**

నిత్యం ప్రతిరోజు వెయ్యి నుండి రెండు వేల లారీలు రై రై మంటూ రోడ్డుపై పరుగులు తీసేవి. దీంతో రోడ్డు ప్రమాదాలు కూడా సంభవించేవి. లారీల అతివేగం కారణంగా ప్రమాదాల బారిన పడి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడిన సంఘటనలు కూడా చాలానే ఉన్నాయి.

**ప్రమాదాలను అరికట్టేందుకు**

ఇసుక లారీలతో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు, ప్రమాదాలను అరికట్టాలని అప్పటి టీఎస్ఎండిసి పిఓ జగన్మోహన్ రెడ్డి పోలీసుల



సమన్వయంతో తాత్కాలిక సిబ్బందిని నియమించి, చెక్పోస్టులను ఏర్పాటు చేశారు.

ప్రమాదాలను అరికట్టేందుకు, ఏ సమయంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో గ్రహించి నో ఎంట్రీ సమయాన్ని కేటాయించారు.

**నిర్దిష్ట సమయం**

ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు,రైతులు, కూలీలు పనులకు వెళ్లే సమయాన్ని దృష్టిలో పెట్టుకొని ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు అలాగే సాయంత్రం 3 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు లారీలు రోడ్డుపై వెళ్లకుండా నో ఎంట్రీ సమయాన్ని కేటాయించారు.

**సిబ్బంది పనితీరు**

తాత్కాలిక సిబ్బంది నో ఎంట్రీ సమయంలో ఇసుక లారీలను ఒక వరుస క్రమంలో నిలిపివేసి టీజీఎండిసి, పోలీసులు నిర్దేశించిన సమయం తర్వాత లారీలను వదిలేవారు. అప్పుడు ప్రమాదాలు జరగకుండా ఉండేవి.

**ఉపాధి కోల్పోయిన సిబ్బంది**

టిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమిపాలై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం,అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో ఉన్న టెండర్లు పూర్తవడం,స్టాక్ యార్డుల్లోని ఇసుక క్వాంటిటీ అయిపోవడం తో టీజీఎండిసి అధికారులు తాత్కాలిక సిబ్బందిని పూర్తిగా తొలగించారు. దీంతో తాత్కాలిక సిబ్బంది జీవనోపాధి కోల్పోయారు. మళ్లీ అవకాశం కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

**నూతనంగా ఇసుక రీచ్‌లు**

తాజాగా మళ్లీ ఈ సంవత్సరం కొత్త టెండర్ల ప్రక్రియ మొదలవడంతో ఇసుక రీచ్ లు ప్రారంభమయ్యాయి. ఇసుకను ఆన్లైన్ బుకింగ్ చేసుకున్న వందల లారీలు ఇసుక కోసం స్టాక్ యార్డుల వద్దకు క్యూ కడుతున్నాయి. తాత్కాలిక సిబ్బంది సైతం అధికారుల పిలుపు కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

**అధికారులు పునరాలోచన చేయాలి**

టీజీఎండిసి అధికారులు ప్రమాదాల నివారణకై పునరాలోచించి తాత్కాలిక సిబ్బందిని నియమించి చెక్పోస్టులను ఏర్పాటు చేసి,నో ఎంట్రీ సమయంలో ఇసుక లారీలను నిలిపివేసి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

# పుస్తక పఠనంతో జ్ఞానాభివృద్ధి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు దిన పత్రికలు చదవాలి




**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** పుస్తక పఠనాన్ని వ్యసనంగా మార్చుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్ నగర్ నగరంలోని మెట్టుగడ్డ లో ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థలో జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ సంస్థ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర అమోఘమని, పుస్తక పఠన సంస్కృతి యువతలో పెంపొందాలని సూచించారు. డిజిటల్ యుగం వచ్చినప్పటికీ పుస్తకాల విలువ ఏ కాలంలోనూ తగ్గదని, ప్రతి కుటుంబం నెలలో కనీసం ఒక పుస్తకాన్ని చదవాలనే అలవాటు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే తప్పకుండా దినపత్రికలను చదివే అలవాటు అలవర్చుకోవాలి అని ఆయన సూచించారు. పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన



చెప్పారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన సదుపాయాలను దశలవారీగా మరింత బలోపేతం చేసే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ చైర్మన్ గోనెల శ్రీనివాసులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ రెడ్డి, గంగిరెడ్డి, తుప్పలి ఆంజనేయులు, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.మనోజ్ కుమార్ ప్రతినిధులు, గ్రంథపాలకులు, సాహితీ ప్రేమికులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సామాజిక సేవలు అభినందనీయం



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :** రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మండల విద్యాధికారి ఐ శాంతయ్య అన్నారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని దాత కార్యదర్శి బన్నారి నర్సయ్య సహకారంతో ప్రాథమిక పాఠశాల తిరుమలగిరి యందు 45 మంది ప్రీ ప్రైమరీ విద్యార్థులకు 12 వేల విలువచేసే యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగం సామాజిక కార్యక్రమాల కోసం వెచ్చించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతు ందని విద్యార్థులు కష్టపడి చదవాలని, చదువుతోపాటు ఏదో ఒక కలలో నైపుణ్యం సాధించాలని, క్రమశిక్షణ, నైతిక విలువ లు పాటించాలని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, చిన్నప్పుడు మంచి అలవాట్లు నేర్చుకుంటేనే పెద్దయ్యాక గొప్ప లక్ష్యాలను సాధించగలరని తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలగిరి ప్రాథమిక పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పన కోసం సంకేపల్లి విటల్ రెడ్డి 50 వేలు, కంచుగట్ల శ్రీశైలం10 వేలు, సారంగుల నర్సయ్య 5 వేలు విరాళాలు ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె అశోక్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి మండడి పద్మారెడ్డి, సిహెచ్ పుల్లయ్య, సిహెచ్ మల్లయ్య, వి నర్సయ్య, పి సత్యనారాయణ, ఎస్ సత్తిరెడ్డి, కె రాంరెడ్డి, కె కొమిరెల్లి, కె కృష్ణమాచారి, కే రాములు, బి అంజయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బుక్ కల్చర్‌తో మేధోసంపతి

### బీజెఆర్ కాలేజీలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :** నారాయణ గూడలోని బాబు జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయంప్రతిపత్తి)లో ప్రిన్సిపాల్ కెప్టెన్ డా.ఎం.విజయ్ కుమార్ ఆధ్యక్షతన గ్రంథాలయ పితామహుడు డా.ఎస్.ఆర్.రాంగనాథన్ సేవలను స్మరించుకుంటూ, వారి చిత్ర పటానికి పూలమాల నలంకరించి కాలేజీలో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ప్రసంగిస్తూ గ్రంథాలయ ప్రాధాన్యత వివరిస్తు ఇప్పుడంతా 'లుక్' కల్చర్ పొల్యూటెడ్ అవుతుందని అందరు లుక్ కల్చర్ నుండి బయటపడి బుక్ కల్చర్ అలవర్చుకుంటే మేధస్సు



వృద్ధినొందుతుందన్నారు.



ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మొగుల్ల వెంకట్ రెడ్డి నేతృత్వంలో కాలేజీలో గ్రంథాలయపు గ్రంథాలన్నింటిని డిజిటలైజేషన్ పూర్తి అయ్యిందని, విద్యార్థుల డాటాకూడా డిజిటలైజ్ ద్వారా త్వరిత గతిన పుస్తకాల వితరణ-స్వీకరణ ప్రక్రియ సులభతర మేకాకుండా వేగవంతమౌతుందని ప్రిన్సిపాల్ గారు తెలిపారు. ఈ నెల 14 నుండి 20 వరకు వారోత్స వాలుంటాయని, పుస్తక ప్రదర్శన కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకేతరులు సందర్శించి లాభం పొందాల న్నారు.ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్స్ డా.కలువల శ్రీనివాస్ రావు, డా. సత్యనారాయణ రెడ్డి, ప్రొఫెసర్ గోవింద్ దేశ్ముఖ్, ప్రొఫెసర్ రాజశేఖర్, సి.వి.ఎల్.నారాయణ, డా. రవిచంద్ర, డా. మనోజ్ కుమార్, డా రాజేశ్వర్, డా. దీపిక, డా. పద్మజ, వై ఉమా, శ్రీనాథ్ పటేల్, డా.బాలస్వామి, సైఫుద్దీన్, డా.జె.గంగాధర్, ముర్తుజా, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ళ రోడ్డు ప్రమాదంలో తల్లి తండ్రిని కోల్పోయిన అనాదలైన చిన్నారులకు ఆర్థికసహాయం అందజేసిన కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** ప్రమాదవశత్తు చేవెళ్ల రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన ఇద్దరు కుమార్తెలైన భవానీ, శివలీల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేసిన అందగానిలిచారు. తల్లిదండ్రులు ఈ ప్రమాదంలో దూరమై అనాథలైన చిన్నారులకు రెండు లక్షల ఆర్థికసాయం ఆయన అందజేశారు.వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు అమానుష ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలైన భవానీ, శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచివేసింది. పరిస్థితిని తెలుసుకున్న కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, సంరక్షణ కోసం రూ.2లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఆయన చేసిన ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరింత మంది ముందుకు రావాలని. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేనికి మాతృవియోగం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల భర్త మిక్కిలినేని నరేంద్రబాబు మాతృమూర్తి మిక్కిలినేని ప్రమీలారాణి(71) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె భౌతిక కాయాన్ని ఖమ్మంలోని వీడిఓస్ కాలనీలో ఉన్న మిక్కిలినేని స్వగృహం వద్ద ఉంచగా ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల జిల్లా కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేంద్రబాబును పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల



నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ ఖమ్మం పాలేరు డివిజన్ కార్యదర్శులు వై విక్రమ్ రమేష్ రఘునాథపాలెం మండల కార్యదర్శి నవీన్ రెడ్డి సిపిఎం జిల్లా నాయకులు షేక్ మీరా ఎంఏ జబ్బార్ సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్ పాకాలపాటి శేషగిరి వడ్డెబోయిన నరసింహారావు చోటేబాబా కిలారి బాబ్జి వివిసి సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ బీఆర్ఎస్ నాయకుడు బత్తుల మురళి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుంటుపల్లి శ్రీనివాసరావు ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి సీఐలు భాను ప్రకాష్ కరుణాకర్ బాలకృష్ణ ప్రముఖ వ్యాపారవేత్త ధనాల ప్రసాద్ చౌదరి కురువెల్ల ప్రవీణ్, గొడవర్తి శ్రీనివాస్ ప్రముఖ వైద్యులు మోపర్తి సుమంత్ కూరపాటి ప్రదీప్ కుమార్ గుమ్మడి రాఘవేంద్ర తదితరులు నివాళి అర్పించారు.

# బి ఆర్ ఎస్ పార్టీ విశ్రాంతి తీసుకోవాలి

## జూబ్లీహిల్స్ విజయంతో రేవంత్ పాలనపై ప్రజల ముద్ర ..



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిoచిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో మునిగిపోయాయి. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ తన సమీప ప్రత్యర్థిపై 24 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడం రాజకీయ వర్గాల్లో విశేష చర్చనీయాంశమైంది. ఈ ఫలితాలు కేవలం ఉప ఎన్నికలకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపేలా ఉన్నాయని నాయకులు భావిస్తున్నారు. ఈ విజయోత్సాహాన్ని పురస్కరి ంచుకొని సిద్ధిపేట్ జిల్లా నంగునూరు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సాదుల పవన్ కుమార్, మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ పాల్గొని కార్యకర్తలతో కలిసి విజయోత్సవాలను జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాదుల పవన్ కుమార్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త మార్పుకు నాంది పలికాయన్నారు. ప్రజలు స్పష్టంగా బీఆర్ఎస్ పార్టీని తిరస్కరించి ఇక విశ్రాంతి తీసుకోవాలి అనే సంకేతం పంపారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలోనూ బీఆర్ఎస్ పార్టీని ప్రజలు పూర్తిగా నిరాకరించారని, ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో కూడా అదే ధోరణి మరోసారి కనబరచారని గుర్తించారు. ఈ తీర్పుతో రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఇకపై రాజకీయ స్థావరం లేదని ప్రజలు స్పష్టం చేశారని ఆయన అన్నార నవీన్ యాదవ్ విజయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రధాన కారణమని సాదుల పవన్ పేర్కొన్నారు. బీసీ వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ అభ్యర్థిని నిలబెట్టిన కాంగ్రెస్ నిర్ణయం ప్రజలకు నచ్చిందని తెలిపారు. ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం 100 అసెంబ్లీ స్థానాలను గెలుచుకోవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. నంగునూరు మండలంలో జరిగిన ఈ సంబరాలు కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపగా, రాబోయే రోజుల్లో పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాలల దినోత్సవం నాడు బాలల కోసం బడిగంట అందజేసిన గట్టు వేదశ్రీ కనకయ్య...



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** బాలల దినోత్సవం పురస్కరించుకొని నర్మెట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు వేదశ్రీ కనకయ్యను అడగగానే విద్యార్థుల కొరకు పాఠశాల కొరకు ఎలక్ట్రిక్ బెల్ కరెంటుతో నడిచే బడిగంటను గట్టు వేదశ్రీ కనకయ్య పాఠశాలకు బహుమతిగా అందజేసారు. ఇంకా ప్రైమరీ స్కూల్లో కార్పొరేట్ స్కూల్ లాగా బడి గంటను వినడం విద్యార్థులకు మా ఉపాధ్యాయులకు ఎంతో ఆనందం ఉందన్నారు. సహకరించిన గట్టువేదశ్రీ కనకయ్య కు మా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్నటువంటి దాతలకు వారు మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకొని మన గ్రామాభివృద్ధికి తోడ్పడాలని తల్లిదండ్రులను కోరారు. ఇట్టి కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లింగంపల్లి రజిత కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు తాసిల్ సుల్తానా, ఎండి హర్షద్,సునీత, లలిత,కవిత, నిర్మల విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం నాడు బాలలకు బెస్ట్ క్లాస్ రూమ్ కానుక...







**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** బాలల దినోత్సవ సందర్భంగా నర్మెట ప్రాథమిక పాఠశాల లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతి గదిని రూపొందించి, అట్టి తరగతి గదిని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి ఈ ప్రీ ప్రైమరీ తరగతి గదులు ఎంతగానో దోహదపడతాయని అదేవిధంగా మన పాఠశాలను ఇంత చక్కగా రూపుదిద్దుకోవడం అంటే చాలా గొప్ప విషయమని కొనియాడారు. పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనిష్ కుమార్ మాట్లాడుతూ మన గ్రామాల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడంలో సమాజం బాధ్యత ఎంతగానో ఉంటుందని ఈ గ్రామంలో చాలామంది పాఠశాల అభివృద్ధికి దోహద పడుతున్నారని అనేక సౌకర్యాలను దాతల ద్వారా సమకూర్చుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల చేతిలోనే దేశ భవిత

## ప్రతిభ చాటిన విద్యార్థులకు మెడల్స్

## జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్



**దేవరకద్ర, అక్షిత ప్రతినిధి:** నేటి బాలల చేతిలోనే రేపటి దేశ భవిత దాగి ఉందని జూనియర్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్ అన్నారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేవరకద్ర మండలం లక్ష్మిపల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం మురళీధర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాసరచన, వక్తృత్వ తదితర అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వరుసగా ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులను, మెడల్స్ , సరిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన అధ్యక్షతన జరిగిన సమావేశంలో జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్ర శేఖర్ మాట్లాడుతూ బాలల నేస్తం చాచా నెహ్రూ అని అన్నారు. నేటి బాలలే రేపటి నిజమైన శక్తి రూపాలని అన్నారు. పిల్లలంటే పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు ఎంతో ప్రేమ అని అందుకే పిల్లలంతా ఆయనను చాచా నెహ్రూ అని పిలిచే వారని అన్నారు. ఆయన జన్మ దినం సందర్భంగా ప్రతి ఏడాది నవంబర్ 14న బాలల దినోత్సవం నిర్వహించుకోవడం గర్వించ దగ్గ విషయమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులనే విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తెరిగి బాగా చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎస్. కల్పన, ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ యం కె.మురళీధర్, ఉపాధ్యాయులు ఆశ్ర ఖాద్రి, విజయలక్ష్మి, సుజాత, మదన్ మోహన్ వెంకట్రాములు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 2026 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో మెరుగైన లాభాల్లోకి తిరిగి వచ్చిన ఐస్ మేక్



**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి..** పారిశ్రామిక, వాణిజ్య , పాడి పరిశ్రమ రంగాలలో వినూత్న శీతలీకరణ పరిష్కారాలను అందించే ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ (ఎన్ ఎస్ ఈ: ఐస్ మేక్ ) సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాలను వెల్లడించింది. మెరుగైన డిమాండ్, కార్యాచరణ పునరుద్ధరణను ప్రతిబింబిస్తూ, బలమైన ఆదాయ వృద్ధిని కంపెనీ నివేదించింది. దీనితో పాటుగా లాభదాయకత బాట పట్టినట్లు వెల్లడించింది.

**Key Standalone Financial Highlights (Q2 FY26)**

| Metric | Q2 FY26 | Q1 FY26 | Q2 FY25 |
|---|---|---|---|
| Revenue from Operations | ₹148.70 crore | ₹111.86 crore | ₹101.38 crore |
| Profit Before Tax (PBT) | ₹1.97 crore | (₹1.79 crore) loss | ₹6.72 crore |
| Profit After Tax (PAT) | ₹1.45 crore | (₹1.39 crore) loss | ₹4.89 crore |

**Key Consolidated Financial Highlights (Q2 FY25)**

| Metric | Q2 FY26 | Q1 FY26 | Q2 FY25 |
|---|---|---|---|
| Revenue from Operations | ₹147.49 crore | ₹111.50 crore | ₹103.39 crore |
| Profit Before Tax (PBT) | ₹2.77 crore | (₹1.84 crore) loss | ₹6.63 crore |
| Profit After Tax (PAT) | ₹2.02 crore | (₹1.47 crore) loss | ₹4.79 crore |

### బలమైన ఆదాయ వృద్ధి మరియు లాభదాయకత

2 ఎఫ్ వై 26 (స్టాండలోన్)లో, కార్యకలాపాల నుండి వచ్చే ఆదాయం ₹148.70 కోట్లుగా ఉంది, ఇది ఇయర్ ఆన్ ఇయర్ 47 శాతం మరియు త్రైమాసికానికి 33 శాతం వృద్ధిని నమోదు చేసింది. పన్నుకు ముందు లాభం (పిబిటి) ₹1.97 కోట్లుగా కంపెనీ నివేదించింది, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ పి పటేల్ మాట్లాడుతూ మా ప్రధాన వ్యాపార విభాగాలలో మెరుగైన మార్కెట్ ట్రాక్షన్ ద్వారా బలమైన రికవరీని రెండవ త్రైమాసికం ప్రతిబింబిస్తుంది. మా విస్తరణ వ్యూహం ద్వారా రాబోయే త్రైమాసికాల్లో లాభదాయక వృద్ధిని అందించగలమని మేము నమ్మకంగా ఉన్నాము.సుమారు ₹160o కోట్ల బలమైన ఆర్డర్ బుక్, విస్తరిస్తున్న ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో మరియు స్పష్టమైన దీర్ఘకాలిక రోడ్‌మ్యాప్‌తో, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, ఆరోగ్య సంరక్షణ , లాజిస్టిక్స్ రంగాలలో శీతలీకరణ మౌలిక సదుపాయాల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చటానికి మేము కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు

# లాభాల పంట

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**


**జనవరి -2026 లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ట్రయల్ రన్ నిర్వహించాలి**

**కేంద్ర ప్రభుత్వం దిగుమతి విధానాలతో రైతులకు నష్టం**

**కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాల పంట పండుతుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 6 మండలాలు కొత్తగూడెం జిల్లాలో 4 మండలాల పరిధిలో విస్తృతంగా ఆయిల్ పామ్ పంట సాగు అవుతున్నందున గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని ఎట్టి పరిస్థితుల్లో జనవరి 2026 లో ట్రయల్ రన్ జరిగేలా చూడాలని అన్నారు. ఏర్పాటు పనులు 2 షిఫ్టులలో జరగాలని మంత్రి ఆదేశించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వల్ల ప్రత్యక్షంగా 200 పరోక్షంగా 700 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. గోద్రెజ్ కంపెనీ రిఫైనింగ్ ఫ్యాక్టరీ కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు. గోద్రెజ్ కంపెనీ తో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు కూడా సీఎం రేవంత్ రెడ్డి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని దానికి సంబంధించిన భూమి త్వరలోనే అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారతదేశం ఇప్పటికే 97 శాతం పైగా ఆయిల్ ఇతర దేశాల నుంచి దిగుబడి చేసుకుంటుందని అన్నారు. రైతులు ఎటువంటి సంకోచం లేకుండా ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి విధానాలతో రైతులకు నష్టం జరుగుతున్నదని, ఆయిల్ పామ్ పంటకు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించాలని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో దేశంలోనే అత్యధికంగా ఆయిల్ పామ్ రాష్ట్రంలో సాగు అవుతుందని అన్నారు. సిద్దిపేటలో 125 టన్నుల సామర్థ్యంతో ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయి వినియోగంలో ఉందని తెలిపారు. పెద్దపల్లిలో తిరుమల ఆయిల్ కంపెనీ నిర్మించే ఫ్యాక్టరీ జనవరి 2026, వనపర్తి లో నిర్మాణం జరిగే ఫ్యాక్టరీ ఫిబ్రవరి 2026 సత్తుపల్లి లో ఆయిల్ ఫెడ్ నిర్మిస్తున్న ఫ్యాక్టరీ జూన్ 2026 నాటికి సిద్ధం అవుతాయని రాబోయే సంవత్సరంలో దాదాపు 7 ఆయిల్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు ప్రారంభం అవుతాయని అన్నారు. రాష్ట్రంలో 14 ప్రయివేటు 7 ఆయిల్ ఫెడ్ ద్వారా ఫ్యాక్టరీలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 2 లక్షల 75 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉందని వచ్చే సంవత్సరం మరో 3 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం జరగాలని అన్నారు. 3 సంవత్సరాల క్రితం పంట వేసిన రైతులకు నేడు పంట దిగుబడి ప్రారంభమైందని దీనిని పరిశీలించి ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట వైపు దృష్టి సారించాలని అన్నారు. గిరిజన ప్రాంతాలలో సోలార్ సిస్టం తో ఆయిల్ పామ్ పంట వేసుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు. అన్నింటి కంటే చవక, అన్నింటికంటే ఆరోగ్యవంతమైంది పామాయిల్ అని ఇతర పంటల కంటే ఆదాయం ఎక్కువని మంత్రి అన్నారు. ఆకాలవర్షాలు రాళ్ళవానలు చీడపీడల వల్ల ఇబ్బందులు రావని కోతులు, అడవి పందుల భయం ఉండదని మందులు సాగు ఖర్చు తక్కువని తెలిపారు. స్థానిక నేతలు అధికారులు రైతుల్లో అవగాహన కల్పించి సాగుకు మల్లేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్ జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య జిల్లా సహకార అధికారి గంగాధర్ ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రంగాచారి మృతి తీరని లోటు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** సీనియర్ పాత్రికేయులు రంగాచారి మృతి మీడియా రంగానికి తీరని లోటని, ఆదర్శ పాత్రికేయులుగా నాలుగు దశాబ్దాల తన జర్నలిస్టు జీవితంలో ఆయన ఎంతో మంది ఆత్మీయులను సంపాదించుకున్నారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ అన్నారు. శుక్రవారం నాడు ఆయన సైనిక్ పూరిలో రంగాచారి మృత దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావాన్ని ప్రదర్శిస్తూ, ఎందరికో ఆయన స్ఫూర్తి దాయకంగా నిలిచారని విరాహత్ కొనియాడారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.విజయకుమార్ రెడ్డి, వి. రమేష్ లు రంగాచారి మృతదేహానికి నివాళి అర్పించారు.





**జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఫలితం ప్రతిపక్షాలకు వెన్నులో ఒణుకు ఎన్ దణంజయ్.**




**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుని ప్రతిపక్ష పార్టీల్లో ఉన్న లో వణుకు పుట్టించిందని మైలార్ దేవుపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురస్కరించుకొని మైలార్దేవ్పల్లి చౌరస్తాలో పటాకులు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది. రానున్న రోజుల్లో జిహెచ్ఎంసి పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లోకూడా విజయ దుందుబీ మొగుస్తామని అయన అన్నారు. ప్రజా ప్రభుత్వ పరిపాలన ప్రజల కోసం సంక్షేమం కోసం ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేస్తూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రతి పథకం ప్రజలకు చేరువయ్యే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేస్తారని తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సరికొండ వెంకటేష్ బొల్లా వెంకటేష్, లక్ష్మారెడ్డి, ఓం ప్రకాష్,మధుకర్,గట్టయ్య,ఏసు, అనిల్,షేక్ ఫైన్, బండారి యాదగిరి,అంబదాసు మహేష్, భరత్, శ్రీనివాస్,బాబ్జి, అజయ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# డయాబెటిస్అదుపు తప్పొద్దు

**విజయవంతమైన ఉచిత డయాబెటిస్ నిర్ధారణ శిబిరం**



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా భారతీయ వైద్య సంఘం గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎమ్ఎ గజ్వేల్ శాఖ అధ్యక్షులు డా.పద్మ జ్యోతి మాట్లాడుతూ మధుమేహం రెండు రకాలు ఉంటాయి, పెద్దవారికి వచ్చేదాన్ని టైప్ 2 డయాబెటిస్ అని, చిన్న పిల్లల్లో వచ్చేదాన్ని జువెనైల్ లేదా టైప్ 1 డయాబెటిస్ అంటారని, డయాబెటిస్ ను నియంత్రణలో ఉంచుకోవాలి లేనిచో శరీరంలో అనేక దుష్పరిణామాలు సంభవించి ఆరోగ్యం పాడైపోతుందని తెలిపారు. ఐఎమ్ఎ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు డా. నరేశ్ బాబు మాట్లాడుతూ క్రమబద్ధమైన దినచర్య, ఆరోగ్య కరమైన ఆహార నియమాలు పాటించడం ద్వారా మధుమేహ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చని తెలిపారు. కోకకోల,థమ్సప్ లాంటి శీతల పానీయాలు, బేకరి మరియు జంక లాంటి ఆహార పదార్థాలు వాడకూడదని తెలిపారు. ఐఎమ్ఎ. అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ కోశాధికారి డా. పెంటాచారి మాట్లాడుతూ నియమబద్ధంగా రోగనిర్ధారణ పరీక్షలు చేయించుకొని ఔషధాలు సక్రమంగా వాడాలని, ప్రతి దినము వ్యాయామం, యోగా, ప్రాణాపాయం చేయడం వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో 148 మందికి వైద్య పరీక్షలు, 94 మందికి మధుమేహ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది, వారిలో 26 మందికి కొత్తగా డయాబెటిస్ కనుగొనడం జరిగింది. రోగులకు ఉచితంగా ఔషధాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎమ్ఎ గజ్వేల్ ల్ శాఖ ఉపాధ్యక్షులు డా.శైలజ, కార్యదర్శి డా.మంజుల, కోశాధికారి డా.స్రవంతి, డా.లింగం, డా.మహిపాల్, డా.సురేశ్, డా.సాయినాథ్ రెడ్డి, డా.శ్రీనీవాస్, డా.అశ్విన్, డా. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వ స్ఫూర్తిని చాటిన గీతం బీ-స్కూల్ విద్యార్థులు

## నల్లగండ్లలోని శిశు మంగళ్ అనాథాశ్రమ విద్యార్థులతో ఆహ్లాదంగా ఓ రోజు




**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** బాలల దినోత్సవాన్ని శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదు విద్యార్థులు వినూత్నంగా నిర్వహించారు.ప్రతి యేడాది మాదిరే,ఈసారి కూడా 'జాయ్ ఆఫ్ గివింగ్' (ఇవ్వడంలోనే ఆనందం) పేరిట నల్లగండ్లలోని శిశు మంగళ్ అనాథాశ్రమ విద్యార్థులను గీతంకు ఆహ్వానించి,రోజంతా వారిలో ఉత్సాహాన్ని నింపడమే గాక, దయ, దాతృత్వ స్ఫూర్తిని చాటారు.వారిలో కొంగొత్త ఆశలను రేకెత్తించారు.శిశు మంగళ్ కు చెందిన ముగ్గురు స్వచ్ఛంద సేవకుల నేతృత్వంలోని 47 మంది బాలలను ఎంబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు గీతం ప్రాంగణానికి ఆహ్వానించి, వారితో కలిసి ఆనందంగా, వినోదాత్మకంగా,అర్థవంతమైన కార్యక్రమాలతో రోజంతా గడిపారు.ఆ బాలల కోసం ఆకర్షణీయమైన ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఎంబీఏ విద్యార్థులు నిర్వహించారు.తాము అనాథలం కాదు,మనకోసం ఎందరో ఉన్నారనే ఐక్యతా వాతావరణాన్ని సృష్టించడమే గాక,వివిధ పోటీలలో గెలుపొందిన వారందరికీ ఆకట్టుకునే బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ఎంబీఏ విద్యార్థులలో సానుభూతి,సామాజిక బాధ్యత, నాయకత్వం యొక్క విలువలను పెంపొందించడానికి తోడ్పడింది. వారు తమ ఆదర్శనీయమైన పనులు,సంభాషణల ద్వారా సానుకూలతను ప్రేరేపించడమే గాక,సమాజాభివృద్ధికి గీతం యొక్క నిరంతర నిబద్ధతను పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావుబీ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మబీబీ-స్కూల్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా పాల్గొని,విద్యార్థుల చొరవను ప్రశంసించారు.ఇంత మంచి సంప్రదాయాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నందుకు అభినందించారు.కీలకమైన నాయకత్వ లక్షణం- కరుణ యొక్క ప్రాముఖ్యతను వారు ప్రముఖంగా ప్రస్తావించారు.ఈ 'జాయ్ ఆఫ్ గివింగ్'కార్యక్రమాన్ని జీఎస్ బీ అధ్యాపకురాలు డాక్టర్ నాగప్రియ,విద్యార్థి నిర్వాహకులు దీక్ష, షేక్ అంజుమాతో కలిసి సమన్వయం చేశారు.బాలల సంక్షేమం,విద్య పట్ల గీతం యొక్క అచంచలమైన అంకితభావంలో భాగంగా,శిశు మంగళ్ బాలలందరికీ స్వెట్టర్లు,స్టేషనరీ, టీ-షర్టులను పంపిణీ చేశారు. దీనికి అదనంగా,విద్యార్థులు, అధ్యాపకులు కలిసి సమిష్టిగా లక్ష రూపాయలను విరాళంగా అందించారు.ఇది అర్థవంతమైన, స్థిరమైన సమాజ కార్యక్రమాల ద్వారా యువ జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేయాలనే గీతం లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది.

# వివాహ వేడుకల లో బిజెపి మహిళా మోర్చ, దిశ కమిటీ సభ్యురాలు సుజాత..



**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..** పలు వివాహ వేడుకలకు హాజరైన జిల్లా బిజెపి సీనియర్ నాయకురాలు, మహిళా మోర్చ, దిశా కమిటీ సభ్యులు శ్రీమతి కె.సుజాత గురువారం నవంబర్ 13న పటాన్ చేరుకు చెందిన శ్రీమతి భాగ్యలక్ష్మి టప్ప కృష్ణ ముదిరాజ్ ల ద్వితీయ పుత్రుడు చిరంజీవి ప్రణీత్ వివాహం మేఘన తో జి ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీమతి కె సుజాత పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహవేడుకల కార్యక్రమంలో పలు పార్టీలకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు,సీనియర్ నేతలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..


# సమాజ నిర్మాణం తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది

## పిల్లలను స్వేచ్ఛగా వివక్షతరహితంగా పెంచాలి

## స్మార్ట్ కిడ్జ్ చిల్డ్రన్స్ డే వేడుకలలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** సమాజ నిర్మాణం తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం జరిగిన బాలల దినోత్సవ వేడుకలలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పర్యవేక్షణలో జరిగిన చిల్డ్రన్స్ డే వేడుకలలో తొలుత భారత దేశ ప్రథమ ప్రధానమంత్రి చాచా నెహ్రూ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను స్వేచ్ఛగా వివక్షత రహితంగా పెంచాలని కోరారు. పిల్లలను సమాజ రుగ్మతల పట్ల నిత్యం అవగాహన కల్పించి చైతన్యం పెంచాలని తెలియజేశారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో చిన్నారులకు పలు రకాల పోటీలను నిర్వహించి ప్రోత్సహించడం




అభినందనీయం అన్నారు. తాను చిన్నప్పుడు స్టేజ్ పైకి వెళ్లిన సందర్భాలు లేవని కానీ ఈ పాఠశాలలో చిన్నారులు అవలీలగా స్టేజిపై అనర్గళంగా మాట్లాడడం పలు పోటీలలో పాల్గొనడం లఘు నాటికలలో తమ ప్రావీణ్యాన్ని చూపించడం అద్భుతం అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన కల్పించి ప్రవర్తించే విధానాన్ని నేర్పాలని కోరారు. పాఠశాల కరెస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో స్వతంత్రంగా నేర్చుకునే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. చిల్డ్రన్స్ డే తో పాటు జాతీయ పర్వ దినాల నిర్వహణ పిక్నిక్లు ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పోలు నిర్వహణ వివిధ పోటీలలో ప్రోత్సహించడం తదితర అన్ని కార్యక్రమాలలో విద్యార్థులు అందరిని వెన్నంటి ప్రోత్సహిస్తున్నామని అందుకే తల్లిదండ్రుల విద్యార్థులు తమ పాఠశాలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు స్టేజిపై లఘు నాటికలను నటనా నైపుణ్యంతో ప్రదర్శించి అబ్బురపరిచారు. 150 మంది విద్యార్థులు సమాజంలోని పలు అంశాలను ప్రస్తావిస్తూ ఫాన్సీ డ్రెస్ పోటీలో పాల్గొన్నారు.పలు రకాలు నృత్యాలు పాఠశాల ప్రాంగణాన్ని హోరెత్తించాయి. పోటీల అనంతరం గెలుపొందిన విజేతలకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్, పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్యలు బహుమతులు ప్రధానం చేశారు. బాలల దినోత్సవ వేడుకలతో పాఠశాల ప్రాంగణం అంతా ఆనంద ఉత్సవాలతో కోలాహాలంగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య,%శ్రీ% ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాలలంటే చాచాకు ఇష్టం

## పిల్లలకు స్నాక్స్ పంపిణి సిడిపిఓ మమత




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని సీతారాంపురం సెక్టార్ పరిధిలోని సీతారాంపురం-1, 4 అంగన్వాడీ కేంద్రాల్లో సీడీపీఓ మమత చిన్నారులతో కలిసి బాలల దినోత్సవాన్ని ఎంతో సంతోషంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ వేషధారణలతో అలంకరించుకొని వచ్చిన చిన్నారులతో ముచ్చటించి వారితో సంతోషాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా వివిధ వేషధారణలతో చక్కగా అలంకరించుకొని వచ్చిన చిన్నారులు అందరికీ స్నాక్స్ బాక్స్, బిస్కెట్ లు బహుమతిగా అందించి తమ యొక్క హర్షాన్ని వ్యక్తం చేస్తారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్. పద్మ, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్స్ విజయ, గౌస్యా, నజీమాలు పాల్గొన్నారు.అనంతరం




ఆలగడప సెక్టార్ పరిధిలోని మిర్యాలగూడ మండలం ఆలగడప జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సీడీపీఓ మమత బాలల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ మమత మాట్లాడుతూ బాల, బాలికలు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి బాలబాలికలు ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు పొందాలని, న్యూట్రిషన్ ఫుడ్ గురించి, రక్తహీనత గురించి మాట్లాడారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బాలల హక్కులు- చట్టాలు అనే అంశం పైన వ్యాసరచన పోటీ నిర్వహించి, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఎస్.రాధిక, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, పాఠశాలలు అధ్యాపకులు, అంగన్వాడీ టీచర్స్ మణెమ్మ, సైదాభి, అరుణ, పద్మ, సునిత, వనజ పాల్గొన్నారు. పట్టణంలోనే సీతారాంపురం అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవం ఘనంగా జరిపారు. చిన్నారులు వివిధ వేషదారణలతో అలరించారు. చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవం గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికమైన ఆహారం అందుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ పద్మ తెలిపారు. చిన్నారులు వివిధ ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు షబానా, షాహిన్, మేహారాజ్, రాదాభాయ్ జగదీశ్వరి, సైదమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కలెక్టర్



**వరంగల్,అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ప్రారంభించారు.

రాయపర్తి మండల కేంద్రంలో ఐకెపి, పిఏసిఎస్, పెరికేడు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అదేవిధంగా పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో, రావూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ లో నమోదు చేసి వెంటనే లారీల ద్వారా మిల్లులకి తరలించాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. తేమా శాతం చెక్ చేయాలని, ప్రతిరోజు సంబంధిత అధికారులు, మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలు చొప్పున మద్దతు ధర చెల్లించడంతోపాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈవో, ఇంచార్జ్ డిఆర్డిఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు కేంద్రాల నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు కృషి

**అదనపు డీసీపీ (సిఏఆర్) శ్రీనివాస్**




**వరంగల్,అక్షిత బ్యూరో:** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ స్వచ్ఛంద సంస్థల బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు అదనపు డీసీపీ(సి ఏ ఆర్) శ్రీనివాస్ అన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, యాంటి హ్యూమాన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్,పలు స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో వాకథాన్ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు డీసీపీ(సి ఏ ఆర్) శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ కోసం జిల్లాలో వివిధ మాధ్యమాల ద్వారా బాల్య వివాహ నివారణ, బాలల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ముఖ్యంగా ఆన్లైన్ లైంగిక వేధింపులకు గురికాకుండా అప్రమత్త చర్యలు చేపడుతున్నట్లు తెలియచేశారు.

సైబర్ క్రైమ్ ఏసిపి గిరికుమార్ మాట్లాడుతూ బాలల సంరక్షణకు ప్రతి ఒక్కరు విధిగా కృషి చేయాలని ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి,సిడిపివో విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె శ్యామ్ సుందర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బాలల సంక్షేమ కమిటీ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ట్రైనీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ విజయం

# ప్రతి కార్యకర్తకు అంకితం

**తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు శుక్రవారం నాడు వచ్చిన ఫలితాలు, 25 వేల ఓట్ల మెజారిటీ క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు అంకితం అని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, టీం, రచించిన వ్యూహాలతో జూబ్లీహిల్స్ ఎన్నిక ఖాయం అయ్యిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉంది అని ఎన్నికముందు విస్తృత ప్రచారం చేసిన ప్రతిపక్ష పార్టీలకు నవీన్ యాదవ్ విజయం చెంపపెట్టు లాంటిదని అన్నారు.

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా, పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖలు ఈ ఎన్నికల విషయంలో పాలుపంచుకోవడం అభినందనీయమని అన్నారు. ఎన్నిక ముందు ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన ప్రతిపక్ష నాయకులకు జూబ్లీహిల్స్ ఓటర్లు కర్రు కాల్చి వాత పెట్టారని, మరొక ప్రతిపక్ష నేత ఈ ఎన్నికల్లో డిపాజిట్ గల్లంత కావడం విశేషమని అన్నారు. ఏది ఏమైనా ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు ఇది రిఫరెండం లాంటిదని, అన్నారు.

**సీఎం దూర దృష్టికి నిదర్శనం**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొని ఆన్ ది రికార్డుగా 15వేల పైచిలుకు ఓట్లు సాధిస్తామని ప్రకటించిన, ఆయన ఆఫ్ ది రికార్డుగా పాతికవేల పైచిలుకు ఓట్లు సాధిస్తామని ధీమాగా ఉండడం ఆయన దూర దృష్టికి నిదర్శనమని, ఇదే ఊపుతో రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి సాధించి తీరుతుందని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**కోదాడ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కాలేజీలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం**



**కోదాడ అక్షిత ప్రతినిధి** భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, గర్ల్స్ జూనియర్ కాలేజీలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకటనారాయణ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల ఆవరణలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులు ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయినీలుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి అందరిని ఆకట్టుకున్నారు. అంతేకాక, పలువురు విద్యార్థినులు విద్యాశాఖ మంత్రి, కలెక్టర్, డీఈఓ, ఎంపీ, ఎమ్మెల్యే వంటి ప్రముఖుల వేషధారణలో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఇది విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ గోవర్ధన్, క్యాంపస్ ఇంచార్జ్ రాయుడు, ఉపాధ్యాయులు కన్నయ్య, రవీందర్ నాయక్, విజయ్ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు

## అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

**గుండాల ఆదర్శ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**



**గుండాల/అక్షిత న్యూస్ :** గుండాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజీలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఆటపాటలతో భారత దేశపు మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ (చాచా నెహ్రూ)కు ఘన నివాళులు అర్పించారు. ప్రతి విద్యార్థి నిత్యం నేర్చుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదగాలని, అదే నిజమైన దేశభక్తి అని ప్రిన్సిపల్ జి. రాము తెలిపారు.విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని, అలా చేసినప్పుడే సమాజ పురోగమిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సరస్వతి విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఆత్మకూర్(ఎం)/అక్షిత న్యూస్:** స్థానిక సరస్వతి విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు,పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు, అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ తొర్రవిష్ణు మాట్లాడుతూ చదువుతోపాటు పెద్దలపట్ల వినయంగా నడుచుకోవాలని చిన్నారులకు చెప్పారు,నేటి బాలలే రేపటి పౌరులని దేశ అభివృద్ధి నేటి బాలలపై ఆధారపడి ఉందని అన్నారు,పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నరసయ్య మాట్లాడుతూ లక్ష్యాన్ని సాధించలేని జ్ఞానం నిరుపయోగమైనదని నెహ్రూ యొక్క సూక్తులను పిల్లలకు విద్య యొక్క గొప్పతనాన్ని తెలియచేశారు,ప్రతి విద్యార్థి జీవితంలో గొప్పగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు,

## మహిళా హక్కుల పరిరక్షణకు జరిగే మహాసభలను విజయవంతం చేయండి

**తన్నీరు కృష్ణవేణి**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** స్థానిక రావి వీర వెంకయ్య భవన్లో ఐద్వా సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం చెరుకు రత్నకుమారి అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి మాట్లాడుతూ రోజురోజుకు మహిళల పైన హింస దాడులు అత్యాచారాలు పెరుగుతున్నాయి దీనికి కారణమైన మద్యం మాదక ద్రవ్యాలను ప్రభుత్వం అరికట్టాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు ప్రభుత్వం ఫ్రీ బస్ సర్వీసులను గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రయోజనాలు కలిగే విధంగా బస్సుల సంఖ్యను పెంచాలని అన్నారు అదేవిధంగా మహిళలకు ఇస్తామన్న 2500 వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు, మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు శీలం కరుణ మాట్లాడుతూ హైదరాబాదులో జనవరి 25 నుండి 28 వరకు జరిగే అఖిలభారత స్థాయి మహాసభలను జయప్రదం కావాలని గ్రామ గ్రామాన ఐద్వ జండా ఆవిష్కరణ చేసి విస్తృత ప్రచారం చేసి ప్రజల్లో తీసుకువెళ్లి మహాసభలు జయప్రదం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో సహాయ కార్యదర్శి జాజిరి జ్యోతి మిట్టపల్లి నాగమణి, రాణి రుద్రమ్మ దేవి,పెరసాని లలిత భూలక్ష్మి ,కరిష్మా ,ప్రభావతి, కే వెంకటమ్మ ,తదితరులు పాల్గొన్నారు

## సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ ఆహార భద్రత పథకం 2025 కు గాను సత్తుపల్లి వేంసూరు పెనుబల్లి మండల రైతులకు 50 శాతం సబ్సిడీపై వరి విత్తన రకం తెలంగాణ సోనా ఆర్ ఎన్ ఆర్ 15048 పంపిణీకి సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ల చేతులమీదుగా పంపిణీ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సహాయ సంచాలకులు సత్తుపల్లి మరియు డివిజన్లోని ఐదు మండలాల వ్యవసాయ అధికారులు హాజరైనారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టబడిన ఈ పథకమును రైతులు సద్వినియోగ పరుచుకోవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ వేణు, కీసర చంద్రశేఖర్ రెడ్డి, పంది వెంకటేశ్వరరావు మరియు మూడు మండలాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు. కేజీకి పూర్తి ధర 46. 60 పైసలు సబ్సిడీ 20.00రూపాయలు రైతు చెల్లించే ధర 26.60 పైసలు కేజీకి ప్యాకింగ్ పరిమాణం 25 కేజీలు, పెనుబల్లి మండలానికి 30 క్వింటాళ్లుసత్తుపల్లి మండలానికి 60 క్వింటాళ్లు వేంసూరు మండలానికి 60 క్వింటాళ్లు సరఫరా చేయడం జరిగింది.

## ఐసిటి అకాడమీ తో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల

# అవగాహన ఒప్పందం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** హైదరాబాద్లో జరిగిన ఐసిటి అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన బ్రిడ్జ్2025 కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ఫలినేవెల్ త్యాగరాజన్ చేతుల మీదుగా అకడమిక్ అలయన్స్ ప్రోగ్రామ్ పై శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మి నారాయణ డీన్ డాక్టర్ వి సుదర్శన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ ఐసిటి అకాడమీ సిఈఓ శ్రీకాంత్ ద్వారా అవగహన ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఈ అవగహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కృత్రిమ మేధస్సు రంగాలలో వారి సామర్థ్యాలను పెంచడానికి కావాల్సిన శిక్షణా కార్యక్రమాలను రూపొందించడం వంటి అంశాలతో పాటు విద్యార్థుల మరియు అధ్యాపకులకు నూతన ఆవిష్కరణల కోసం వర్క్షాప్లు హ్యాకథాన్లు మరియు నెట్వర్కింగ్ ఈవెంట్లను నిర్వహించడంలో మార్గనిర్దేశం చేయడంలో ఈఅవగాహన ఒప్పందం ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది.కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం ద్వారా మా విద్యార్థులు నూతన సాంకేతిక రంగాలలో ముందంజలో ఉండే అవకాశం కలుగుతుంది.




తాజా టెక్నాలజీలు పరిశ్రమ అవసరాలు వారికి చేరువ కావడంలో ఇది ఎంతో దోహదం చేస్తుంది అని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రదర్శింప చేయడానికి వారికి దాని పైన పూర్తి అవగాహన కల్పించడానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గితిక మాట్లాడుతూ ఇలాంటి అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులు అధ్యాపకులు పరిశోధన చేయడంలో ఎంతో తోడ్పాటున అందిస్తుందని ఉన్నత విద్యా అభ్యసించడంలో ఇది సహకారంగా ఉంటుందని తెలిపారు.కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులు ఈ అవగాహన ఒప్పందం ద్వారా పరిశోధన పై మక్కువ పెంచుకొని నూతన ఆవిష్కరణల తో ఉపయోగపడే మంచి ఆవిష్కరణ లు చేయాలని కోరారు.ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి డిప్లొమా ఇన్ఛార్జి కృష్ణ ప్రసాద్ విభాగాధిపతులు డా. ప్రణతి డా. జ్యోతి డా. చార్యులు తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

## నవీన్ యాదవ్ గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

**మల్లిబాబు యాదవ్, సింహాద్రి యాదవ్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం చేసిన వారికి ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధన్యవాదములు తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక లో భారీ మెజారిటీ తో నవీన్ యాదవ్ గెలవడం పట్ల జిల్లా యాదవులు హర్షం ప్రకటించి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ యాదవులకు శాసనసభలో ప్రాతినిధ్యం లేకపోవడం వలన ఇప్పటివరకు యాదవుల సమస్యలు చట్ట సభలో ప్రస్తావనకు రాలేదని ఇప్పుడు నవీన్ యాదవ్ గెలవడం వలన సమస్యలను పరిష్కరించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి నవీన్ యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు వారి తండ్రిగారైన చిన్న శ్రీశైలం యాదవ్ కు చిరకాలంగా ఉన్న సత్సంబంధాలు నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించడం జరిగిందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవులు నవీన్ యాదవ్ గెలుపును ఆకాంక్షించారని అదేవిధంగా ఖమ్మం జిల్లా నుండి అనేకమంది యాదవ సోదరులు హైదరాబాదు వెళ్లి ప్రచారంలో పాల్గొనడం జరిగిందని వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీపై ఇంకా నమ్మకం ఎక్కువైందని కొంతమంది కావాలని ప్రభుత్వ వ్యతిరేకత వచ్చిందని దుష్ప్రచారం చేయడం జరిగిందని ఈ ఓటర్ల తీర్పుతో ఆ నెగిటివ్ వాదనను తోసిపుచ్చినట్లు అయిందని ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవులు రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పోటీ చేసిన చోట గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు బమ్మిడి శ్రీనివాస్ కనక బండి విజయలక్ష్మి సత్తి వెంకన్న పొదిలి భూపతి రేఖ మురళి మెరిగల తిరుపతిరావు జోనేబోయిన పాపయ్య చంద్రకాని లింగయ్య తుప్పాతి రవి తెల్లబోయిన వెంకటేశం తొడే టి లింగరాజు తెల్లబోయిన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## కదిలించిన ఇతివృత్తాలే కథలుగామారాయి: పోతురాజు

**'నాన్నే నాహీరో'పుస్తక సమీక్షలో అభినందించిన పలువురు విద్యావేత్తలు**




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** మన నిత్య జీవితంలో ఎదురయ్యే సంఘటనలు కొన్ని హృదయాలనుకదిలిస్థాయనీ, ఆవుల పోతురాజును కదిలించిన సంఘటనలు కథలుగా మారాయని సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు అన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థి రచించిన 'నాన్నే నాహీరో'పుస్తక సమీక్షా కార్యక్రమం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఎస్.కే.సోందు అధ్యక్షతన 'గార్లపాటి–బొల్లేపల్లి' ట్రస్ట్ ఆద్వర్యంలో జరిగిన ఈ సమీక్షా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనె పొతురాజు తన ప్రతిభను చూపడం ప్రభుత్వ పాఠశాలలకు గర్వకారణమని అన్నారు.ఆలోచనలు అందరికీ ఉంటాయి. కవుల ఆలోచనలు అక్షర రూపం తాలుస్తాయని అభివర్ణించారు. పోతురాజు ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయిని రమాదేవిని,ఆర్థిక సహకారం అందించిన ముడుంబై రామానుజా చార్యులు గారిని,ప్రచురించిన 'గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ ను అభినందించారు. విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చిమ్మపూడి కళ్యాణ శర్మ పుస్తక సమీక్ష నిర్వహించారు.పుస్తకం లోని ఇరవై కథలు విభిన్నమైనవని అన్నారు.నైతిక విలువలు,సామాజిక, సందేశాత్మక విషయాలతో పాటు వర్తమాన సంఘటనలు కూడా కథలుగా రూపు దిద్దుకున్నాయనీ వివరిస్తూ,ఇందులోని కథలు ఓటు నోటు,చెరువు చోరీ,మా పల్లె మొదలగు కథలను ఉదహరించారు.అనంతరం పుస్తకరచయిత పోతురాజు, తల్లిదండ్రులు తిరుపతమ్మ, యాకయ్య దంపతులను,రామానుజాచార్యులు,కళ్యాణ శర్మ,రాజేశ్వరరావు, పోతురాజు తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించారు. వేయి వేమన శతక పుస్తకాలు ముద్రించిన రమాదేవి దంపతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి,వెంకటాచార్యులు దంపతులు ముద్రించిన వేయి వేమన శతక పుస్తకాలను మండల విద్యాధికారి రాజేశ్వరరావు పాఠశాల పధానోపాధ్యాయులు సోందు కలసి విద్యార్థులకు అందచేశారు. రమాదేవి దంపతులు తమ మనుమడు కౌస్తుభనందన్ రామ్ జన్మదిన సందర్భంగా పది వేల రూపాయల విలువగల వేయి వేమన శతక పద్య పుస్తకాలను ప్రచురించారు. ఈ సందర్భంగా అతిథులు రామాదేవి,వెంకటాచార్యులు దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య,సోమయ్య,సుదర్శన్,మాధవి తదితరులు పాల్గొన్నారు.